
# ఢీకొట్టేదెవరు..? 2




www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 2, ఫిబ్రవరి 2026 పేజీలు:4

# ఎస్ఎల్ఎన్ మాధవి, రమేష్ దంపతులకు అపూర్వ స్పందన





- 33వ వార్డులో జోరుగా కాంగ్రెస్ ప్రచారం
- ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి
- 33వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి మాధవి రమేష్

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 1:**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 33వ వార్డు మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్ అన్నారు. ఆదివారం 33వ వార్డులో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి మిగతా 2లో..

## తొర్రూర్ మున్సిపల్ ఎన్నికల్లో

# ఝాన్సీ, యశస్వినీరెడ్డి ప్రచారం


## గెలుపు వైపునకు ప్రయాణం-జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్



**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఫిబ్రవరి 1:**

మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఆదివారం మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 3వ వార్డు తూర్పాటి రాంబాబు, 4వ వార్డు జలకం శ్రీనివాస్, 12వ వార్డు అభ్యర్థి లకావత్ శ్రేయ ఓమేష్, 16వ వార్డు అభ్యర్థి జాటూత్ బద్రి నాయక్ లను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ మిగతా 2లో..







# తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో ఝాన్సీ, యశస్వినిరెడ్డి ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గడపగడప ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆమె తెలిపారు. 16 వార్డులకు గాను 16 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని వారు గుర్తు చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా తొర్రూరు మున్సిపల్ కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కావున తొర్రూరు పట్టణ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి తొర్రూరు పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 4.5 కిలోల గంజాయి స్వాధీనం

- ఇద్దరు నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన తొర్రుర్ డీఎస్పీ కృష్ణకిషోర్

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఫిబ్రవరి 1:

తొర్రూరు పోలీస్ స్టేషన్ SI–II శ్రీ ఎం. శివరామకృష్ణ గారు, తమ సిబ్బందితో కలిసి ఈరోజు తేదీ 01.02.2026 ఉదయం తొర్రూరు బస్టాండ్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించారు. పెట్రోలింగ్ సమయంలో తొర్రుర్ బస్సు ప్లాట్‌ఫారం నంబర్–02 వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా గమనించి, వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విచారణలో వారు విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వెల్లడైంది. నిందితుల వివరాలు: మొదటి నిందితుడు – గంధం యాకయ్య, తండ్రి: రాములు, వయస్సు: 26 సంవత్సరాలు, కులం: మాదిగ, నివాసం: వనపర్తి. ఇతనితో పాటు అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి (జువైనల్) కూడా ఈ అక్రమ రవాణాలో భాగస్వామిగా ఉన్నాడు. వీరిరువురు హైదరాబాద్‌లో నివసిస్తూ గంజాయి తాగే అలవాటుకు బానిసలయ్యారు. విశాఖపట్నంలో గంజాయి సులభంగా లభిస్తుందని తెలుసుకుని, గతంలో మూడు సార్లు అక్కడికి వెళ్లి గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి కొంత స్వయంగా వినియోగిస్తూ, మిగిలినదాన్ని ఇతరులకు విక్రయించేవారు. ఇదే క్రమంలో రెండు రోజుల క్రితం విశాఖపట్నం వెళ్లి గంజాయి కొనుగోలు చేసి, రైల్వే మార్గంలో తనిఖీలు ఎక్కువగా ఉంటాయని భావించి బస్సు మార్గాన్ని ఎంచుకున్నారు. విశాఖపట్నం నుండి విజయవాడ–ఖమ్మం మీదుగా తొర్రూరుకు చేరుకొని, అక్కడి నుండి హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధమవుతుండగా పోలీసులకు పట్టుబడ్డారు. నిందితులను అరెస్ట్ చేసి, వారిని జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

మొత్తం గంజాయి – 4.555 కిలోలు (విలువ సుమారు రూ. 2,27,500)

రెండు మొబైల్ ఫోన్లు

ఇలాంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని ఈ సందర్భంగా డిఎస్పీ కృష్ణకిషోర్ హెచ్చరించారు.

# ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్ దంపతులకు అపూర్వ స్పందన

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లే ప్రధాన సీసీ రహదారితో పాటు ఆలయ అభివృద్ధి కోట్లాది రూపాయలు మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. కాలనీలో సీసీ రోడ్లు ఎంతో నాణ్యవంతంగా చేయించామని చెప్పారు. తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కోట్లాది నిధులు తెచ్చి సిసి రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్, మంచినీటి సరఫరా వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు.



# ఢీకొట్టేదెవరు?




- పురపోరులో వేడెక్కిన రాజకీయాలు
- పట్టణ రాజకీయాల్లో మల్లగుల్లాలు
- ద్వితీయశ్రేణి నేతలతో సమాలోచనలు
- అభ్యర్థుల ఖరారుపై కసరత్తు
- రంజుగా మునిసిపోల్స్ రాజకీయం

కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 1:

మునిసిపాలిటీ ఎన్నికల తుది ఘట్టమైన నామినేషన్ల పర్వం ముగిసింది. నామీనేషన్ల ఉపసంహరణకు గడియలు దగ్గర పడే కొద్దీ రాజకీయ పక్షాల్లో ఎన్నికల వాతావరణం వేడేక్కుతోంది. తాజాగా ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనదైన ముద్ర వేసుకున్న కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ అదే ఊపుతో ముందు కెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. వచ్చేశాసన సభ ఎన్నికలకు గీటురాయిగా భావిస్తూ ప్రత్యర్థి రాజకీయల్లో కీలక భూమిక పోషిస్తున్న బీఆర్ఎస్ సైతం కలిసి పని చేసే పార్టీలతో మమేకమై అధికార పార్టీ ఎత్తులను చిత్తుచేసేందుకు వ్యూహం పన్నుతోంది. అందుకు కావాల్సిన గెలుపు గుర్రాల వేటలో తలమునకలై ప్రత్యర్థులను ఎదుర్కొనే సమర్థులను గుర్తించే పనిలో అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో ఆరా తీస్తున్నారు. ప్రత్యర్థిని ఎదుర్కొని విజయ తీరాన్ని తాకే సమర్థత ఎవరికుందునే సమాలోచనలు చేస్తున్న నేపథ్యంలో మునిసిపల్ రాజకీయం రంజుగా మారు తోంది. నామినే షన్ల ఘట్టం పూర్తయిన క్రమంలో పలువురు ఆశావహులు బరిలో నిలిచేందుకు బీఫాం కోసం ప్రయత్నిస్తున్నారు. నామి నేషన్లు సమర్పించిన కౌన్సిలర్, కార్పొ రేటర్ అభ్యర్థుల్లో ప్రత్యర్థిని ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలున్న వ్యక్తులను ఖరారు చేసేందుకు పార్టీలు వార్డుల వారీగా సర్వేలు మొదలు పెట్టాయి. అభ్యర్థుల పేర్లను తుది జాబితాలో తెచ్చేం దుకు వడపోత ముమ్మరం చేశాయి. ఉప సంహరణ గడువు నాటికి గెలుపు గుర్రాల ను ఖరారు చేసేందుకు అన్ని రాజకీయ పక్షాలు కసరత్తు ప్రారంభించాయి. అందుకు వార్డుల వారీగా ముఖ్యనాయకులు, ద్వితీ య శ్రేణి కేడర్‌తో సమావేశాలు నిర్వహించి సమాలోచనలు చేస్తున్నాయి. వార్డుల వారీగా నెలకొన్న రాజకీయ పరిస్థితు అను కూలంకుశంగా పరిశీలించి అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో నాయకులు మునిగి తేలుతున్నారు. దీంతో ప్రధాన రాకీయ ప క్షాల క్యాంపు కార్యాలయాల్లో ఆశవాహు లు, కార్యకర్తలు హడావుడికని పిస్తోంది. సర్వే రిపోర్టుల ఆధారంగా ఆశావహుల ప్లస్, మైనస్లను క్రోడికరించి బరిలోంచి తప్పిం చేందుకు బుజ్జగింపుల పర్వం మొదలు పెట్టారు. అవపరమైతే నజరానా ముట్టజెప్పడమో కాదంటే భవిష్యత్ పదవుల ఆశ చూపడమో చేస్తున్నారు. ఎన్నికల బరిలోంచి తప్పించేందుకు మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్రస్థాయి నేతల ను రంగంలోకి దింపి సమస్యను సర్దుబాటుకు యత్నిస్తున్నారు.

**జన, ధన బలానికే ప్రాధాన్యం**

మునిసిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్న రాజకీయ పక్షాలన్నీ పార్టీ మద్దతుతో అభ్యర్థు లను రంగంలోకి దింపేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవ హరిస్తున్నాయి. అందులో భాగంగా నాయకులు, కార్యకర్తల సమష్టి నిర్ణయం మేరకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేస్తే ఎన్నికల్లో ఇబ్బందులు తలెత్తవని నేతలు భావిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్న చోట ఈ తర హా రాజకీయ మంత్రాన్ని ప్రయోగిస్తు న్నారు. మాజీలు మాత్రం భవిష్యత్ రాజకీయ ఎత్తుగడలకు తెరతీసే విధంగా సామర్థ్యం ఉన్న అభ్యర్థులను ఖరారు చేసేందుకులలోచనాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఆసంతృప్తిని కట్టడి చేసేందు కు ముఖ్యనేతలతో సమాలోచనలు చేస్తున్నారు. ఎన్నికల సమరంలో విజయం దక్కాలంటే ధన బలంతోపాటు ప్రజాదరణ కీలకం. ఈ నేపథ్యంలోనే వడపోత కార్యక్రమం ఊపందుకుంది. మెజార్టీ మునిసిపల్ స్థానాలను గెలిపించు కునే బాధ్యతలను అధిష్టానం స్థానిక ప్రజా ప్రతినిధుల భుజానికెత్తింది. వీరికి తోడుగా నియోజకవర్గ పట్టణ స్థాయి నేతలను కేటాయిస్తూ క్రియాశీలక బాధ్యతలను అప్పగించింది. గ్రామ స్థాయిలో వేసిన ఎత్తుగడలను మునిసి పల్ వార్డులోనూ అనుసరించి పోల్ మేనేజ్మెంటు చక్కదిద్దే బాధ్యతలను గ్రామస్థాయి నేతలతోపాటు తాజాగా గెలుపొందిన సర్పంచులను వార్డు ఇన్‌చార్జీలుగా నియమించనున్నారు. పు అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు పూర్తిచేయగా అయితే ఉపసంహరణ అనంతరం ఎవరు బరిలో ఉంటారో తేలనుంది.

# ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ పై సిట్ విచారణ

**-ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు రేవంత్ కొత్త డ్రామాకు తెర లేపుతాడు.**

**-మునిసిపల్ ఎన్నికల్లో ఓటు ద్వారా కేసీఆర్ మీద అభిమానం చాటాలి.**

**-సిట్ విచారణకు చట్టబద్ధత ఉండదు.**

**-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రజల దృష్టి మళ్లించేందుకే కెసిఆర్ పై సిట్ విచారణ పేరిట రేవంత్ కొత్త డ్రామాలకు తెరలేపాడని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ చైర్మన్ స్వామి గౌడ్ లు అన్నారు. ఫోన్ టాపింగ్ పేరిట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ విచారణను నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో భారీ ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిరంజన్ రెడ్డి, స్వామి గౌడ్ లు హాజరై రేవంత్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు ఫోన్ టాపింగ్ పేరిట సిట్ విచారణలు అంటూ రెండేళ్లుగా కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తోందని ఎన్నికల సమయంలో ఫోన్ టాపింగ్ తెరమీదకి తెచ్చి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ వెకిలి చేష్టలు మానుకోకపోతే ఇంతకు పదింతల మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పదేళ్ల క్రితం పరిపాలనా సౌలభ్యం కోసం కేసీఆర్ వనపర్తి జిల్లా ఏర్పాటుచేసి అభివృద్ధికి తోడ్పడితే ఈ తీస్మార్ ఖాన్ వచ్చి వనపర్తి జిల్లా రద్దు చేస్తామని ప్రకటిస్తున్నారని జిల్లా కొనసాగాలంటే బిఆర్ఎస్ కు ఓటు వేయాలని జిల్లాను వదులుకోవాలంటే కాంగ్రెస్ కు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం మాని మహిళలకు 2500, తులం బంగారం, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, విద్యా భరోసా, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, రైతు భరోసా, రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మేఘారెడ్డి జోరుగా బస్తీ ప్రచారం

**-మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



మునిసిపల్ ఎన్నికల దృష్ట్యా ఎమ్మెల్యే మేఘారెడ్డి చేపట్టిన బస్తీ ప్రచారానికి జోరుగా స్పందన లభిస్తోంది. కౌన్సిలర్ అభ్యర్థుల నేతృత్వంలో ఆయనకు మహిళలు మంగళ హారతులతో డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. ఆదివారం 22వ వార్డు తో పాటు ఆరవ వార్డులో మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘ రెడ్డి మాట్లాడుతూ 22వ వార్డు నుంచి కల్పన సత్యం సాగర్, ఆరవ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ ఎన్నికల తర్వాత చైర్మన్ పీఠం కాంగ్రెస్ హస్తగతం చేసుకున్న తర్వాత కాలనీలలో ఏ సమస్య ఉన్న తనను సంప్రదిస్తే చిటికెలో పనిచేస్తానని హామీ ఇచ్చారు.



# గంజాయి వద్దు... గ్రౌండ్ ముద్దు!

నేటి ఫోకస్ న్యూస్ భీమదేవరపల్లి

మండలంలోని కొప్పూరు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కు ముల్కనూర్ ఎస్ఐ రాజు హాజరై యువతతో కలిసి క్రికెట్ ఆడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పోలీస్ అధికారిగా మాత్రమే కాకుండా, యువతకు మార్గనిర్దేశకుడిగా మైదానంలో అడుగుపెట్టిన ఎస్ఐ రాజు, ఆటల ద్వారా మంచి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలే సరైన మార్గం. గంజాయి వద్దు... గ్రౌండ్ ముద్దు" అంటూ యువతను ఉద్దేశించి పిలుపునిచ్చారు. యువతతో కలిసి బ్యాట్ పట్టి, బంతి విసురుతూ మైదానంలో కలిసిపోయిన ఎస్ఐ రాజు, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పెంపొందిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమం యువతలో క్రీడలపై ఆసక్తిని పెంచడంతో పాటు, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంలో కీలకంగా నిలిచింది. గ్రామ యువత ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకాలతో స్వాగతిస్తూ, పోలీస్ శాఖ ఇచ్చిన ఈ సందేశాన్ని ఆదర్శంగా తీసుకుంటామని తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా SC,ST అట్రాసిటీ డవిజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు



కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 1:

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన నాప బీరమ్మ మరణించడం జరిగింది. మృతి విషయం తెలుసుకున్న జిల్లా రాజ రా మానిటరింగ్ డవిజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి కుటుంబ సభ్యులకు కు 3000/- రూపాయలు ఆర్థిక సహాయం అంద జేశారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవి గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎముక రవి, వార్డు సభ్యులు తాడెం మౌనిక మల్లయ్య,గుమ్మకొండ నాగమణి మహేంద్రం, డొక్కు చెన్నమ్మ జంగయ్య, హనుమాన్ దేవాలయ వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి,మాజీ కొ ఆప్షన్ మెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య,ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాప మల్లయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి,కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య నాయకులు ముక్తాల బాల్ జంగయ్య, పెరుమాళ్ళ శ్రీశైలం, చిక్కొండ మల్లయ్య,చిక్కొండ శ్రీశైలం, రామకృష్ణ రెడ్డి, కుమ్మరి శివసాయి,కుమ్మరి శ్రీరాములు,తాడేం పుల్లయ్య,చిట్టి ఎల్లగౌడ్, నాపశివ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పై సిట్ విచారణకు బిఆర్ఎస్ నిరసన..

**సిట్ పేరుతో కక్ష రాజకీయాలు: సాయిజెన్ శేఖర్**



నాచారం, ఫిబ్రవరి 1 (నేటి ఫోకస్ న్యూస్):

సిట్ విచారణల పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రతీకారానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమల్లో వైఫల్యాన్ని దాచిపెట్టేందుకే ఈ విధమైన డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఈ చర్యలకు నిరసనగా నాచారం డివిజన్ హెచ్ఎంటీ నగర్ కమాన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, భూపాల్ రెడ్డి, మంగోల్ శివకుమార్ పాల్గొన్నారు.

# మణిగిల్లలో పోచమ్మ గుడికి రోడ్డు మార్గం

**-సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



మండల పరిధిలోని మణిగిల్లలో ప్రజల ఆరాధ్య దైవం పోచమ్మ దేవతకు వెళ్లే మార్గాన్ని జెసిబి తో చదును చేయించినట్లు సర్పంచ్ పలుస శ్రీనివాస గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్డుకు సమీపంలో ఉండే ఇండ్ల నుంచి వచ్చే మురుగునీరు రోడ్డు మీదికి రాకుండా జెసిబి సాయంతో డ్రైన్ తీయించినట్లు ఆయన తెలిపారు. రోడ్డు పనులను గ్రామస్తులతో కలిసి ఆయన స్వయంగా పర్యవేక్షించినట్లు తెలిపారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న రోడ్డు మార్గాన్ని నూతన సర్పంచ్ చేయించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోతుల రామిరెడ్డి డానియల్ రామకృష్ణారెడ్డి వెంకటయ్య రాములు, కొములయ్య బీకే నాయుడు మల్లేష్ యాదవ్ బోయిని కృష్ణ ఆనందరెడ్డి మన్యం కుమ్మరి వెంకటేశం ముప్పూరి రాములు సాయి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ శ్రీనివాస్ గౌడ్ అంబటి రాంబాబును అరెస్టు చేయాలి

ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 1

తెలుగు దేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని వైస్సార్సీపీ నాయకుడు అంబటి రాంబాబు తీవ్ర పదజాలముతో దుషించిడా న్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ జిల్లా పరిషత్ చేర్మెన్ ఆర్. శ్రీనివాస్ గౌడ్ జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఈ రోజు జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ అంబటి రాంబాబు కు మతి బ్రమించింది అని అందుకే చంద్రబాబు నాయుడు పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని అంబటి ని వెంటనే అరెస్టు చేయాలని తెలిపారు. పార్లమెంట్ ఆడ హాక్ కమిటీ సభ్యులు వివి నర్సింలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాకాలు చేసినందుకు అంబటి రాంబాబు ను వెంటనే అరెస్టు చేయాలని ఇటువంటి వారు రాజకీయాల్లో ఉంటే రాజకీయాలు బ్రష్టు పడతాయని తెలిపారు.వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి నైతిక విలువలుంటే వెంటనే అంబటి రాంబాబు ను సస్పెండ్ చేయాలని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో మాజీ జిల్లా పరిషత్ చేర్మెన్ ఆర్. శ్రీనివాస్ గౌడ్ గారి తో పాటు పార్లమెంట్ అడ హాక్ కమిటీ సభ్యులు వివి నర్సింలు గారు, బందెన్న గౌడ్ గారు, మల్లేష్ యాదవ్ , హనుమంతారెడ్డి , సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు స్థానిక బస్టాండ్ వద్ద ధర్నా

ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 1



బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్. తమ వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే తప్పుడు కేసులతో హడావిడి. విచారణ పేరుతో కెసీఆర్ పై బురదజల్లి రేవంత్ రాక్షసానందం. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను బొందపెట్టడం ఖాయం.. మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి.ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి నిండా ముంచిన రేవంత్ సర్కార్ మరొకపక్క అడ్డగోలు అవినీతి కుంభకోణాలకు పాల్పడుతూ తమ బండారం బయటపడుతుందని ఉద్దేశంతోనే కెసిఆర్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్ విచారణకు పిలవడానికి వ్యతిరేకిస్తూ టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సదాశివపేటలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు చర్య అని విమర్శించారు. పదేళ్ల పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిన కేసీఆర్ ను తప్పుడు కేసులతో, బెదిరింపులతో ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరని స్పష్టం చేశారు. కేసీఆర్ ను కేసులు, విచారణల పేరుతో ఇబ్బంది పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షసానందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ గుండెల్లో పదిలమైన స్థానం సంపాదించుకున్న కేసీఆర్ ను ఇబ్బందులకు గురిచేస్తే తెలంగాణ ప్రజానీకం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై చేస్తున్న అరాచకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు చింత సాయి, సఫందేవ్, చీల మల్లన్న, అంజయ్య సెట్ ముఖ్య నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు

# కుక్క దాడితో బాలుడి అరుపులు

### టీకాల కోసం తల్లిదండ్రుల పరుగు.. ఎవరి బాధ్యత ఇది? దడ పుట్టిస్తున్న వీధి కుక్కలు




నేటి ఫోకస్ న్యూస్ భీమదేవరపల్లి

భీమదేవరపల్లి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో వీధి కుక్కల భయం ప్రజలను వణికిస్తోంది. ఎప్పుడు, ఎక్కడ దాడి చేస్తాయో తెలియని పరిస్థితుల్లో చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడాల్సిన దుస్థితి నెలకొంది.మండలంలోని మల్లారం గ్రామంలో ఆదివారం రోడ్డుపై ఆడుకుంటున్న ఓ బాలుడిపై వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దాడిలో బాలుడికి తొడ భాగంలో గాయమై రక్తస్రావం జరిగింది. గాయపడిన బాలుడిని తల్లిదండ్రులు వెంటనే సంబంధిత సబ్ సెంటర్‌కు తీసుకెళ్లగా, ఆదివారం కావడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మూసి ఉండటంతో టీకా అందుబాటులో లేదని తెలిపారు.గాయం తీవ్రంగా ఉండటంతో హిమోగ్లోబిన్ టీకా తప్పనిసరి అని వంగర పిహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ రెహమాన్ ని ఫోన్ ద్వారా సంప్రదించిగా సూచించారు. అయితే ఆ టీకా కూడా మండల కేంద్రంలో అందుబాటులో లేకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. చివరకు మెరుగైన వైద్య చికిత్స కోసం బాలుడిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.వీధి కుక్కల నియంత్రణలో నిర్లక్ష్యం, అత్యవసర టీకాల కొరత వల్ల ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం అయినా సరే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర టీకాలు, కనీస వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. వీధి కుక్కల నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని భీమదేవరపల్లి ప్రజలు కోరుతున్నారు.

# 22 వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్ల మహేశ్వరి వీరేశం ఇంటింటి ప్రచారం



ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 1

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్ల మహేశ్వరి వీరేశం ఇంటింట ప్రచారంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి . టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులు వడ్ల మహేశ్వరి వీరేశం ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు 22వ వార్డులో జరిగిన ప్రతి పని సిసి రోడ్డు సిసి డ్రైవ్ వీధి దీపాలు మంచినీటి సరఫరా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని , చింతా ప్రభాకర్ గారు 22వ వార్డు పై ప్రత్యేక దృష్టి పెట్టారని 22వ వార్డు లో బి ఆర్ఎస్ అభ్యర్థి. వడ్ల మహేశ్వరి విజయానికి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని , కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో 22వ వార్డుకు చేసిన ఒక్క పని కూడా లేదని కాంగ్రెస్ నాయకులు ఏ మొహం పెట్టుకొని ఓటు అడగడానికి వస్తున్నారని అన్నారు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయని అడగాల్సిన అవసరం ఉందని కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తానన్నాడని ఒకరికి కూడా ఇవ్వలేదని విద్యార్థులకు చదువుకోడానికి 5 లక్షల ఫీజు కార్డు ఇస్తానన్నాడని ఒక స్కూటీ ఇస్తానన్నాడు ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు వృద్ధులకు 4000 పెన్షన్ అందిస్తానని రెండు నెలల పైసలు తినేశాడని రైతుబంధు ఇప్పటికీ సరిగ్గా అందడం లేదని అన్నారు చింత సాయినాథ్ గారు మాట్లాడుతూ కాలనీ సమస్యలు ప్రతి ఒక్కటి స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారికి తెలుసునని ప్రతి సమస్యను తీర్చే బాధ్యత నేను తీసుకుంటానని వార్డులో అవసరమైన అభివృద్ధి పనులకు పూర్తిగా సహకరిస్తానని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్ల మహేశ్వరి వీరేశం గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు ఈ కార్యక్రమంలో గొల్లగూడెం సర్పంచ్ నవీన్ యాదవ్ మునిపల్లి మాజీ సర్పంచ్ రమేష్ ఉద్యమకారుడు మన్సూర్ హుస్సేన్ యువకుడు పార్టీ యువత ఉపాధ్యక్షుడు కార్తీక్ యాదవ్ మరియు విజయ్ కుమార్ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉప్పల్ క్లబ్ అధ్యక్షుడిగా వడ్డేపల్లి కిషోర్ ఎన్నిక

ఉప్పల్, ఫిబ్రవరి 1(నేటి ఫోకస్ న్యూస్):

ఉప్పల్ క్లబ్ (ప్రింట్ ఒ ఎలక్ట్రానిక్ మీడియా) నూతన అధ్యక్షుడిగా వడ్డేపల్లి కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప్పల్‌లో సీనియర్ జర్నలిస్టులు కడారి బాలేశం, కొలనుపాక చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శులుగా ఆనంద నర్సింహారెడ్డి, పెంబళ్ల కుమార్, క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్‌గా కొలనుపాక చంద్రమౌళి, సలహాదారులుగా కడారి బాలేశం, మాటూరి శ్రీనివాస్, మచ్చ శ్రీహరి, కంచు శ్రీనివాస్, డి. సురేష్, పారెల్లి సాగర్, గౌరవాధ్యక్షులుగా ఓంకారం సంతోష్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పయ్యావుల సంతోష్, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా సీసా నాగరాజు, ఉపాధ్యక్షులుగా బోడ ప్రవీణ్, కందుకూరి ప్రశాంత్, గోరుకంటి నరేందర్, బొంతు స్టాలిన్, కోశాధికారులుగా ఆర్. యాదగిరి, సారా వెంకటేష్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పి. తిరుమల్ రెడ్డి, కొయ్యేడి కరుణాకర్, ఇడపాక సురేష్, దొడ్డి శోభన్, శ్రవణ్, జాయింట్ సెక్రటరీలుగా దత్రపు దేవా, బల్ల సూర్యం, ప్రవీణ్, కె. జీవన్ గౌడ్, సాంస్కృతిక కార్యదర్శులుగా పబ్బు కిరణ్, ఉపేందర్, షేక్ పాషా, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా బి.వి. రాజు, విష్ణు, లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, సోనిశ్రీ, ప్రసాద్, చంద్రశేఖర్, అరుణ్, శ్రీకాంత్, శ్రీధర్, సిద్ధు, గంగారపు వెంకన్న, సి. చరేష్, డి. శివ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యలను నిస్పాక్షికంగా వెలుగులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువ జర్నలిస్టులకు మార్గదర్శకత్వం అందిస్తూ మీడియా వృత్తికి గౌరవం పెంచేలా కమిటీ పనిచేస్తుందని పేర్కొన్నారు.